بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadzrat Khalifatul Masih V 12.06.2020 (Telugu)**

# ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వైభవోపేతమైన అనుచరులు హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజి మరియు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి గార్ల విశిష్టతల ప్రస్తావన.

హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 12.06.2020 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

**అష్హదు అన్ లా ఇలాహ ఇల్లల్లాహు వహ్దహు లా షరీక లహు వ అష్హదు అన్న ముహమ్మదన్ అబ్దుహు వ రసూలుహు. అమ్మా బఅదు ఫఅవూజ్ బిల్లాహి మినష్షైతా నిర్రజీమ్- బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం- అల్ హందు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ - అర్రహ్మా నిర్రహీం -మాలికి యౌమిద్దీన్- ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్- ఇహ్దినస్సిరాతల్ ముస్తఖీమ- సిరాతల్లజీన అన్ అమ్‌త అలైహిం ఘైరిల్ మఘ్జూబి అలైహిం వలా జ్జాల్లీన్.**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనా నంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి:

నేడు నేను ప్రస్తావించనున్న అనుచరులలోని ఒకరి పేరు హజ్రత్ సయీద్ బిన్ జైద్. హజ్రత్ సయీద్ తండ్రి పేరు జైద్ బిన్ అమర్ కాగా వారి తల్లి పేరు ఫాతిమా బిన్తె బ'జహ్. వీరు అద్దీ బిన్ కాబ్ బిన్ లవీ తెగకు చెందిన వారు. హజ్రత్ సయీద్ బిన్ జైద్ ఉర్ఫ్ అబుల్ అ'వర్ అని మరి కొందరు అబూబస్‌త్ అని చెప్పుకుంటారు. వీరు పొడుగ్గా, గోధుమ రంగు, ఒత్తైన జుట్టు కలిగి వుండేవారు. వీరు హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ చిన్నాన కుమారులు. వీరి వంశ వృక్షము నాలుగవ తరంలో నఫీల్ వద్దకు చేరుకున్నప్పుడు హజ్రత్ ఉమర్‌తో కలుస్తుంది. ఎనిమిదవ తరంలో కాబ్ బిన్ లవీ వద్ద హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలుస్తుంది. హజ్రత్ సయీద్ సోదరి ఆతిక వివాహము హజ్రత్ ఉమర్‌తో జరిగింది. హజ్రత్ ఉమర్ సోదరి ఫాతిమా వివాహము హజ్రత్ సయీద్‌తో జరిగింది. ఈ సోదరి వల్లనే హజ్రత్ ఉమర్ ఇస్లాం స్వీకరించారు. హజ్రత్ సయీద్ తండ్రి జైద్ బిన్ అమర్ మూర్ఖత్వ కాలములో ఒకే దేవుణ్ణి ఆరాధించేవారు. హజ్రత్ ఇబ్రాహీమ్ ధర్మమును అన్వేషించేవారు. హజ్రత్ ఇబ్రాహీమ్ ఆరాధ్యదైవమే తన ఆరాధ్య దైవమని చెప్పుకునే వారు. ఆ కాలములో కూడ దైవ ఏకత్వమును విశ్వసించే వారుండేవారు. ఇస్లాం కంటే ముందు హజ్రత్ ముహ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏ ధర్మమును పాటించేవారు, ఏ దేవున్ని ఆరాధించేవారని కొన్ని సార్లు పిల్లలు ప్రశ్నిస్తారు. అయితే హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అందరికంటే గొప్పగా దైవ ఏకత్వమును పాటించేవారు. ఒకే దేవుణ్ణి ప్రార్థించేవారు. జైద్ బిన్ అమర్ అన్ని రకాల పాపములు, నేరములు తుదకు అన్యారాధకులు వధించిన మాంసమును కూడ తినేవారు కాదు.

జైద్ బిన్ అమర్ హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలమును పొందారు. కాని వారు ప్రవక్తగా అవతరించక ముందే మృతి చెందారు. హజ్రత్ ఆమిర్ బిన్ రబీఅ ఇట్లు ఉల్లేఖించారు. ఓ ఆమిర్! నాకు నా జాతితో విభేదము గలదు. నేను ఇబ్రాహీమ్ మతమును అనుసరిస్తాను. వారు ప్రార్థించే అనగా ఇబ్రాహీమ్ అలైహిస్సలాం, ఇస్మాయీల్ అలైహిస్సలాంను నేను అనుసరిస్తున్నాను. వారు కూడ ఇదే ఖిబ్లా వైపు ప్రార్థన చేసేవారు. ఇస్మాయీల్ వంశములో ఒక ప్రవక్త అవతరిస్తాడని నేను నిరీక్షిస్తున్నాను. కాని అతనిని దృవీకరించుటకు, అతనిని విశ్వసించుటకు, అతడు నిజమైన ప్రవక్త అని సాక్ష్యమిచ్చుటకు అతని కాలము నాకు లభించదని నేను భావిస్తున్నాను. ఓ ఆమిర్ నువ్వు అతని కాలము పొందినచో అతనికి నా సలాం తెలుపుము. ఆమిర్ ఇట్లనిరి. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించినప్పుడు నేను ఇస్లాంలో చేరితిని. జైద్ బిన్ అమర్ సందేశము మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను అందించి సలాం తెలిపినాను. హుజూర్ సలాంనకు సమాధానము చెప్పి, వారిని

కరుణించబడుటకు దుఆ చేసిరి. అనంతరం ఇట్లనిరి. అతను స్వర్గములో నడుస్తున్నట్లు నేను అతనిని చూశాను. తాను ఏకైక దేశుణ్ణి నమ్ముతున్నందుకు జైద్ బిన్ అమర్ చాలా గర్వపడేవారు.

సయీద్ బిన్ ముసయ్యబ్ ఇట్లు ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణ కంటే 5 సంవత్సరముల ముందు జైద్ బిన్ అమర్ మృతి చెందారు. వారు మృతి చెందినప్పుడు ఖురైషీలు ఖానా కాబాను నిర్మిస్తుండిరి. నేను ఇబ్రాహీమ్ మతమును పాటిస్తున్నానని వారనే వారు. హుజూర్ అన్వర్ ఇలా తెల్పినారు: ఇప్పుడు నేను హజ్రత్ సయీద్ బిన్ జైద్ మిగతా వివరములు తెలుపుతాను.

ఒక సారి హజ్రత్ సయీద్ బిన్ జైద్, హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి వారితో జైద్ బిన్ అమర్ గురించి అడిగిరి. అనగా హజ్రత్ సయీద్ తండ్రి గురించి. అప్పుడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అల్లాహ్ జైద్ బిన్ అమర్‌ను క్షమించుగాక! వారిని కరుణించుగాక! వారు ఇబ్రాహీమ్ మతమును పాటిస్తు మృతి చెందెను. అనంతరం జైద్ బిన్ అమర్ ప్రస్తావన వచ్చినప్పుడు ముస్లిములు వారి కొరకు కరుణ, క్షమాపణ కొరకు దుఆ చేసేవారు. మరొక కథనములో ఇట్లు గలదు. జైద్ బిన్ అమర్ గురించి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రశ్నించగా అతడు ఒక్కడే పునరుత్థాన దినమున ఒక జాతికి సమానంగా లేపబడునని తెలిపిరి.

హజ్రత్ సయీద్ బిన్ జైద్ హజ్రత్ ఉమర్ బావ గారనే విషయాన్ని నేను ముందే తెలిపాను. అదే విధముగా హజ్రత్ సయీద్ బిన్ జైద్ గారి చెల్లెలు ఆతిక బిన్త్ జైద్‌ను హజ్రత్ ఉమర్ వివాహం చేసుకొనెను. హజ్రత్ సయీద్ బిన్ జైద్ మరియు వారి శ్రీమతి హజ్రత్ ఫాతిమా బిన్త్ ఖత్తాబ్ ప్రారంభ సంవత్సరాలలోనే ఇస్లాంను స్వీకరించారు. ఆరంభములోనే ముస్లింలు అయినారు. వీరు ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దారే అర్కమ్‌ను ప్రారంభించక ముందే ఇస్లాంను స్వీకరించారు. హజ్రత్ సయీద్ గారి శ్రీమతి నేను ముందుగా తెల్పినట్లుగా హజ్రత్ ఉమర్ ఇస్లాం స్వీకరించుటకు కారణమయ్యెను.

హజ్రత్ సయీద్ బిన్ జైద్ ప్రారంభపు ముహాజిర్లలో ఒకరు. వీరు మదీనా చేరుకొని హజ్రత్ రాఫిఅ బిన్ అబ్దుల్ ముజ్జిర్ ఇంట్లో బస చేశారు. అబ్దుల్ ముజ్జిర్ హజ్రత్ అబూ లుబాబ గారి సోదరులు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి సోదరత్వంను హజ్రత్ రాఫిఅ బిన్ మాలిక్‌తో మరొక కథనము ప్రకారం హజ్రత్ ఉబై బిన్ కఅబ్‌తో ఏర్పర్చినట్లు గలదు. హజ్రత్ సయీద్ బిన్ జైద్ బదర్ యుద్ధములో పాల్గొనలేదు. అయినా కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధ సంపద నుండి వారికి కూడ భాగాన్ని కేటాయించారు. ఈ కారణం చేతనే వారిని బద్రి అనుచరులలో పరిగణించడం జరుగుతుంది.

హజ్రత్ సయీద్ బిన్ జైద్ బదర్ యుద్ధంలో పాల్గొనలేక పోవడానికి గల కారణాలను ఈ విధముగా పేర్కొనడం జరిగింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సిరియా నుండి ఖురైష్‌ల వ్యాపార బృందం వస్తున్నట్లు గ్రహించి, హుజూర్ (స) మదీనా నుండి బదర్ ప్రాంతానికి బయలు దేరుటకు 10 రోజుల ముందు హజ్రత్ తల్హాబిన్ ఉబైదుల్లాహ్ మరియు హజ్రత్ సయీద్ బిన్ జైద్‌లను ఆ వ్యాపార బృందపు సమాచారాన్ని తెలుసుకొనుటకు మదీనా నుండి బయటికి పంపినారు. వారివురు అర్వా అను ఒక ప్రాంతానికి చేరుకున్నారు. వ్యాపార బృందం వారి వద్ద నుండి వెళ్ళిపోవునంత వరకు వారు అక్కడే బస చేశారు. ఆ తరువాత హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ మరియు హజ్రత్ సయీద్ బిన్ జైద్‌లు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు సమాచారం అందించుటకు మదీనాకు తిరుగు ప్రయాణం ప్రారంభించారు. వారి ఇరువురికి హుజూర్ (స) బదర్ యుద్ధం కొరకు భయలుదేరిన విషయం తెలియదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్‌లో ఖురైష్‌లతో యుద్ధం ప్రారంభించిన రోజున వీరు మదీనాకు చేరుకున్నారు. విషయం తెలుసుకొని వీరు ఇరువురు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదికి చేరుకోవడం కోసం మదీనా నుండి మరల బయలు దేరినారు. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అప్పటికే యుద్ధంను ముగించుకొని తిరిగి మదీనాకు బయలు దేరినారు. అలా ఇరువర్గాల వారు తర్బాన్ ప్రాంతములో తారసపడ్డారు. మొత్తానికి హజ్రత్ తల్హా మరియు హజ్రత్ సయీద్‌లు యుద్ధంలో పాల్గొనలేదు. అయినా కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధ సంపదలో నుండి వారికి భాగాన్ని కేటాయించారు. అలా వీరు

ఇరువురు కూడ బదర్ యుద్ధంలో పాల్గొన్న వారిలోనే పేర్కొనబడ సాగారు.

హజ్రత్ సయీద్ బిన్ జైద్ శుభవార్త పొందిన పది మందిలో ఒకరు. అనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ప్రపంచములోనే తమ శుభప్రదమైన వాక్కుల ద్వారా స్వర్గంలో ప్రవేశించుదురని తెల్పిన పది మంది అనుచరులలో వీరు ఒకరు. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ మరల ఇలా తెల్పినారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అబూబకర్, ఉమర్, ఉస్మాన్, అలీ, తల్హా, జుబైర్, అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్, సఅద్ బిన్ అబీ వఖాస్, సయీద్ బిన్ జైద్ మరియు అబూఉబైదహ్ బిన్ జరహాల పేర్లు ఒక్కొక్కటిగా పలుకుచూ వీరు స్వర్గంలో ప్రవేశించెదరని తెల్పినారు.

ఒకసారి వారిపై భూమిని కబ్జా చేశారని ఆరోపణ చేయడం జరిగింది. ఆ వివరణ ఇలా గలదు. హజ్రత్ సయీద్ బిన్ జైద్ గారి భూమి ప్రక్కనే ఉర్వత్ బిన్త్ ఓవైసి అనే మహిళకు చెందిన భూమి ఉండేది. ఆ మహిళ హజ్రత్ ముఆవియా నియమించిన మదీనా గవర్నర్ అయినటు వంటి మర్వాన్ బిన్ హకమ్ వద్ద సయీద్ దౌర్యన్యం చేస్తూ నా భూమిని ఆక్రమించాడని ఫిర్యాదు చేసింది. మర్వాన్ వాస్తవాన్ని తెలుసుకొనుటకు ఒక కమిటిని నియమించగా, వారితో హజ్రత్ సయీద్ ఎవరైన దౌర్జన్యము చేస్తూ ఒక గజం భూమిని ఆక్రమించినను ప్రళయ దినమున వారి మెడకు ఏడు భూములకు తగిన బరువును వ్రేలాడదీయబడును అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా విన్న తరువాత కూడ నేను ఇలాంటి తప్పు చేయుదునని మీరు భావిస్తున్నారా? అని వారికి సమాధానము నిచ్చారు. ఆ తరువాత వారిట్లు దుఆల చేశారు. ఓ అల్లాహ్! ఒకవేళ ఉర్వా అబద్ధమాడుచున్నచో ఆమే చూపు మందగించునంత వరకు నీవు ఆమేకు మరణంను ఇవ్వకుము. ఆపై ఆమే బావినే ఆమే సమాధిగా మార్చుము అని దుఆ చేశారు. కావున మరల ఇలా వ్రాయబడింది. ముందుగా ఉర్వా తన చూపును కోల్పోయింది. ఆ తరువాత ఒకరోజు నడుస్తుండగా ఆమే బావిలోనే ఆమే పడి మృతి చెందినది.

హజ్రత్ సయీద్ బిన్ జైద్ 50 లేదా 51వ హిజ్రిలో సుమారు 70 సంవత్సరాల వయస్సులో జుమా రోజున మృతి చెందారు. మరి కొన్ని కథనాలను అనుసరించి వారు మృతి చెందునాటికి 70 సంవత్సరాలకు పైబడి యున్నారు. మదీనా సమీపంలో ఉన్నటు వంటి అఖీఖ్ అనే ప్రాంతములో వారి శాశ్వత నివాసం గలదు. మొత్తానికి హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ జుమా కోసం సిద్ధము అవుచుండగా, హజ్రత్ సయీద్ గారి మరణవార్త తెలిసింది. ఫలితముగా వారు జుమాకు వెళ్ళకుండా వెంటనే అఖీఖ్ ప్రాంతానికి వెళ్ళారు. హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ వారి దేహానికి స్నానం చేయించగా, ప్రజలు వారి పార్థీవ దేహాన్ని భుజాలపై మోసుకుంటూ మదీనాకు తీసుకవచ్చారు. ఆ తరువాత హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ జనాజ నమాజ్‌ను చదువించారు. మదీనాలోనే వారిని సమాధి చేశారు.

హజ్రత్ సయీద్ బిన్ జైద్ వివిధ సమయాలలో కలిపి మొత్తానికి 10 వివాహాలు చేసుకున్నారు. వారి ద్వారా వారికి 13 మంది కొడుకులు, 19 మంది కుమార్తెలు జన్మించారు.

ప్రస్తావించబడుచున్న అనుచరుని పేరు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్. వీరిని గూర్చి ఈ రోజు కొద్దిగా ప్రస్తావించెదను. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ గారి పేరు మూర్ఖత్వపు కాలంలో అబ్దే అమ్రూ అని, మరొక కథనము ప్రకారం అబ్దుల్ కాబా అని ఉండెను. కాని ఇస్లాంను స్వీకరించిన తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి పేరును అబ్దుర్రహ్మాన్ అని మార్చినారు.

సొహెలా బిన్త్ ఆసిమ్ ఇలా ఉల్లేఖించారు: హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ తెల్లటి అందమైన కనులు కల్గి ఉండేవారు. పొడుగాటి కను రెప్పలు, పొడుగాటి ముక్కు, ముందు భాగంలోని పై దవడకు మధ్యలో ఉన్నటువంటి దంతాలు పొడువుగాను ఉండేవి. చెవుల క్రింది వరకు వెంట్రుకలు ఉండేవి. పొడుగాటి మెడ, పిడికిల్లు గట్టిగా, వ్రేల్లు మందముగా ఉండేవి.

హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ కూడ స్వర్గములోకి ప్రవేశించుతారని ఈ ప్రపంచములోనే శుభవార్తను పొందిన 10 మంది అనుచరులలో ఒకరు. ఖిలాఫత్ ఎన్నుక కొరకు ఏర్పాటు చేయబడిన ఆరుగురు కమిటి సభ్యులలో వీరు కూడ ఒకరు. వారిని గూర్చి హజ్రత్ ఉమర్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందునప్పుడు వీరందరి పట్ల సంతృప్తిని వ్యక్త పరిచారని కూడ తెలిపారు. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ ఏనుగుల

సంవత్సరం తరువాత 10 సంవత్సరాలకు జన్మించారు. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ మూర్ఖత్వపు కాలంలోనే తమపై మధ్యపానాన్ని నిషేదం చేసుకున్న కొద్ది మందిలో ఒకరు. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ ప్రారంభములో ఇస్లాం స్వీకరించిన 8 మందిలో ఒకరు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం దారే అర్కమ్‌ను ప్రచార కేంద్రముగా ప్రకటించక ముందే వీరు హజ్రత్ అబూబకర్ గారి ప్రచారం వలన ఇస్లాంను స్వీకరించారు. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ ఎబిసీనియా వైపు వెళ్ళినటు వంటి రెండు ప్రస్థానములలో పాల్గొన్నారు. సహి బుఖారిలో ఇలా కథనము గలదు. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ ఇలా తెల్పినారు: మేము మదీనాకు చేరుకున్న తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను మరియు హజ్రత్ సఅద్ బిన్ రబీఇలను సోదరులుగా చేసెను.

కొన్ని రోజుల తరువాత ఒక రోజు అబ్దుర్రహ్మాన్ రాగా వారిపై జాఫ్రాన్ చల్లి ఉండడాన్ని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చూశారు. అందుకు హుజూర్ (స) వారితో నీవు వివాహం చేసుకున్నవా? అని అడిగారు. ప్రతి సమాధానముగా అవును అని తెల్పిరి. హుజూర్ (స) ఎవరితో వివాహం చేసుకున్నావు? అని మరల అడిగారు. అందుకు వారు అన్సార్‌కు చెందిన ఒక మహిళతో అని సమాధానమిచ్చారు. ఎంత మెహ్‌రును చెల్లించావు అని మరల హుజూర్ (స) ప్రశ్నించగా, ఒక గుర్జకు సమానపు బంగారము లేదా ఒక బంగారపు గుర్జ అని సమాధానమిచ్చెను. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు వారితో ఒక మేకతోనైన వలీమా విందు చేయమని సూచించారు.

హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి బదర్ యుద్ధంతో పాటు ఇతర అన్ని యుద్ధాలలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పాల్గొన్నారు.

హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ గారి ప్రస్తావన కొంత మిగిలియున్నది. ఇన్షా అల్లాహ్ తరువాత ప్రస్తావించెదను.

**అల్ హందులిల్లాహి నహ్మదుహు వనస్తఈనుహు వనస్తఘ్ఫిరుహు వ నూమిను బిహి వన తవక్కలు అలైహి వ నవూజు బిల్లాహి మిన్ షురూరి అన్‌ఫుసినా వమిన్ సయ్యిఆతి అఅమాలినా మన్ యహ్‌ది హిల్లాహు ఫలా ముజిల్ల లహు వమన్ యుజ్‌లిల్‌హు ఫలా హాదియ లహు వనష్‌హదు అన్ లా ఇలాహ ఇల్లల్లాహు వనష్ హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. ఇబాదల్లాహి రహ్మకుముల్లాహి ఇన్నల్లాహ యఅమురు బిల్ అద్‌లి వల్ ఇహ్‌సాని వ ఇయితా ఇజిల్ ఖుర్బా వ యన్‌హా అనిల్ ఫహ్‌షాఇ వల్ మున్‌కరి వల్ బఘిఇ యఇజుకుం లఅల్లకుం తజక్కరూన్ ఉజ్‌కురుల్లాహ్ యజ్‌కురుకుం వద్‌వూ హు యస్తజిబ్‌లకుం వల జిక్‌రుల్లాహి అక్బర్.**

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

| From, | To, |
|---|---|
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |